www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY


తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.


వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 147 | శనివారం, ఫిబ్రవరి 17 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




- హస్తాన్ని హడలెత్తించిన హరీశ్ రావు
- కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు ఆరోపణలను తిప్పి కొట్టిన హరీశ్
- సీఎం, అరడజను మంత్రుల ప్రతి ఆరోపణకు తనదైన శైలిలో సమాధానం
- బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త జోష్





**హైదరాబాద్,(క్విక్ టుడే) :**

ఒకే ఒక్కడు అసెంబ్లీని గడగడలాడించారు. అధికార పక్షం కౌంటర్ కు ఆయనొక్కడే రీ కౌంటర్ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులన్నీ తప్పు అంటూ అధికార కాంగ్రెస్ ఆరోపించారు. దాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ తనదైన శైలిలో ప్రసంగించారు. ఆయనే బీఆర్ఎస్ ట్రబుల్ షూటర్... ఆరడుగుల బుల్లెట్ హరీశ్ రావు. ఆయన ఎదురుదాడికి అధికార పక్షం విలవిల్లాలాడింది. హరీశ్ రావు దెబ్బకు బీఆర్ఎస్ నాయకులతో పెట్టుకో వద్దని అధికార పక్షం అనుకునేలా మాట్లాడారు.

**హస్తాన్ని హడలెత్తించిన హరీశ్ రావు...**

అసెంబ్లీలో ఆరడుగుల బుల్లెట్ హరీశ్ రావు హస్తం హస్తాన్ని హడలెత్తించిన హరీశ్ రావుపార్టీ ని హడలెత్తించారు. అధికార పార్టీ మంత్రులు, ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలని ఎప్పటికప్పుడు తిప్పికొట్టారు. పేరుకు తగ్గట్టుగానే ట్రబుల్ షూటర్ గా పేరొందిన ఆయన తన మాటల తూటాలని పేల్చారు. హరీశ్ రావు ధాటికి అధికార పక్షం నేతలు డిఫెన్స్ లో పడిపోయారు. కృష్ణ జలాల వివాదం పై రేవంత్ సర్కార్ పై గర్జించారు. ఇలా ఒక్కటి కాదు అసెంబ్లీ లో బీఆర్ ఎస్ పై తప్పుడు ఆరోపణలు మంత్రులు చేయడంతో వాస్తవాలు ఇదిగో అని మాటల యుద్ధం చేశారు. అసెంబ్లీ లో ముఖ్యమంత్రి తో పాటు ఏడుగురు మంత్రులు చేసిన తప్పుడు మాటలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ వీరోచిత పోరాటానికి గులాబీ శ్రేణులు ఫిదా అయిపోయాయి. ఒకే ఒక్కడు మొనగాడని ప్రశంసల జల్లు కురిపించారు. ఈ నెల 8 వ తేదీన ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు శుక్రవారం తో ముగిశాయి. వారం రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగిన విషయం తెలిసిందే. హరీశ్ రావు ప్రసంగానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎక్స్ ద్వారా అభినందించారు. సీఎం కేసీఆర్ సైతం హరీశ్ రావు ప్రసంగాన్ని మెచ్చుకున్నట్టు సమాచారం.

### సమగ్ర కుల గణనకు ప్రభుత్వం
## కట్టుబడి ఉంది

- కుల గణనకు శాసనసభ ఆమోదం తెలపడం హర్షణీయం
- మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు
- మంత్రి పొన్నం ప్రభాకర్



సమగ్ర కుల గణన కు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం పట్ల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు.

వివరాలు 7లో

### మేడారం జాతరకు
## భారీ బందోబస్తు

బందోబస్తులో 14000 మంది పోలీసులు

500 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా!



వివరాలు 4లో

### నేడు జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్
## ప్రయోగం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) షార్ కేంద్రంలోని రెండో ప్రయోగ వేదిక నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ ఎఫ్-14 రాకెట్‌ను ప్రయోగించనున్నారు



వివరాలు 4లో

### కవిత లిక్కర్ స్కామ్ కేసు
## విచారణ 28కి వాయిదా వేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16(క్విక్ టుడే) :** దిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వేసిన పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 28న విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది. నళిని చిదంబరం, అభిషేక్ బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్లతో కాకుండా కవిత పిటిషన్

మిగతా 4లో...

### నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా రామ్‌జీ గోండు
## పోరాడారు

- కేసీఆర్ ప్రభుత్వం వల్లే మ్యూజియం ఏర్పాటు ఆలస్యం
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అబిడ్స్‌లో రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు శంకుస్థాపన



**హైదరాబాద్,ఫిబ్రవరి16(క్విక్ టుడే) :** హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో రాంజీ గోండు ట్రైబల్ మ్యూజియంకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ

మిగతా 4లో...



### ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం
## కట్టుబడి ఉంది

- దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం
- అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపు
- త్వరలోనే విధివిధానాలు రూపకల్పన
- దళిత బంధుపై అసెంబ్లీలో భట్టి కీలక ప్రకటన

వివరాలు 4లో

### హైదరాబాద్‌లో కొత్త జాతి
## కుక్కలు కనిపిస్తున్నాయి

- అసెంబ్లీలో స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ



వివరాలు 4లో

## ఉప్పల్ బస్ డిపో ఎదురుగా
# రాస్తారోకో
### ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో వరంగల్ హైవేపై ధర్నా



**మేడపల్లి, క్విక్ టుడే :** మేడిపల్లి మండలం లో బోడుప్పల్, పీర్జాదిగూడ కార్పొరేషన్ల ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మికుల సమ్మె లో భాగంగా ఉప్పల్ బస్ డిపో ఎదురుగా వరంగల్ హైవేపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందూరి కరుణ కుమారి, మేడిపల్లి మండల సిపిఐ%ఢ% సిపిఎం పార్టీ కార్యదర్శిలు రచ్చ కిషన్, సృజన, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి దండు రమేష్, సిఐటియు రాష్ట్ర నాయకులు బాల నరసింహ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈరోజు దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ బంధును దేశవ్యాప్తంగా విజయవంతం చేశారు. కేంద్ర బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల పై చార్జ్‌షీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి క్యాంపెయిన్ చేశారు. కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జెయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనిట్స్, ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో ఈరోజు పాల్గొనడం జరిగింది. బిజెపి ప్రభుత్వం ఆయాంలోనే ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుంచి 50% వరకు పెరిగాయి, పెట్రోల్ ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వ పన్నుల వాటాను 243 శాతానికి పెంచింది. అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్లు తెచ్చింది. కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్థ పలికింది. సమ్మె హక్కును కాలరాస్తున్నదని పి.ఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తున్నదని. కోట్లాది మంది కార్మికులకు వర్తించే ఈపిఎస్ పెన్షన్ నెలకు రూ10000/- పెంపు, సిపిఎస్ ను రద్దుచేసి, పాత పెన్షన్ (ఓపిఎస్) ను పోరాధన వ్యతిరేకిస్తున్నది. కేంద్రంలో ఉద్యోగాలకు 8వ, పే కమిషన్ ను నిర్ణయించడం జాప్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. అంగన్వాడీ టీచర్స్ రాష్ట్ర కోశాధికారి పారిజాన్, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే. ప్రమీల, సిపిఎం నాయకులు జంగయ్య ,శైలజ, బి కే ఎన్ యు మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, పాండు, ఆటో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దండు మదర్, ట్రేడ్ యూనియన్ నాయకులు ఎల్లమ్మ, జ్యోతి, మహేశ్వరి, ఇస్తారి, సోమరాజు, జి నాగరాజు, పి అండాలు, నాగమణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ పెద్ద చెరువును
# పరిశీలించిన మేయర్, కమిషర్





**పీర్జాదిగూడ :** హైకోర్టు ఆదేశాల మేరకు రాష్టంలోని వివిధ చెరువుల సంరక్షణ మరియు అభివృద్ధి యొక్క పురోగతిని పరిశీలించేందుకు డిప్యూటీ సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా గాడి ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వం లోని కమిటీ సభ్యుల బృందం, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమిషనర్ త్రిళేశ్వర్ రావు కలిసి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద చెరువు (మినీ ట్యాంక్ బండ్) ను సందర్శించారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడ పెద్ద చెరువును మొదటి హెచ్ఎండీఏ నిధులు సుమారు రూ 13.5 కోట్లతో బండ్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రెండవ దశలో చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడంతో పాటు చెరువు సంరక్షణకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రజలను వరదముంపు నుండి రక్షించాలనే ఉద్దేశ్యంతో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎస్ఎన్‌డీపీ ద్వారా బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ 110 కోట్లతో స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణం పనులు చేపట్టామని.. పనులు పూర్తయితే చెరువును పూర్తిగా శుద్ధి చేసి డ్రైనేజి నీటిని చెరువులో కలవకుండా చేయడంతో మూసి వద్ద ఏర్పాటు చేసే ఎస్టీపీ ద్వారా డ్రైనేజి శుద్ధి చేయడం జరుతుందన్నారు. తద్వారా చెరువులో వర్షపు నీరు ఒడిసి పట్టడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించే అవకాశం ఉంటుందన్నారు.

చెరువుల అభివృద్ధి, సంరక్షణతో పాటు అన్యాక్రాంతం కాకుండా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేయడం, అక్రమణలపై తీసునుకోవాల్సిన చర్యలు మొదలైన అంశాలను పరిశీలించి నివేదికలో పొందు పరచడం జరుగుతుందన్నారు. పీర్జాదిగూడ పెద్ద చెరువు బండ్ యొక్క అభివృద్ధిపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్డీపీ ఎస్ఈ ఆనంద్, డీఈ పవన్, ఇరిగేషన్ డీఈఈ ఉషారాణి, ఏఈ పరమేష్, పీర్జాదిగూడ కమిషనర్ త్రిళేశ్వర్ రావు, తాహసీల్దార్ హసీన, నాయకులు అలవాల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
### పట్టణంలో సీఐటీయూ బైక్ ర్యాలీ



**నల్లగొండ, ఫిబ్రవరి 16 (క్విక్ టుడే) :** ప్రభుత్వ సంస్థలలో ఎగుమతి దిగుమతి పనులు చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దేశవ్యాపిత కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమంలో భాగంగా ఎఫ్సీఐ, బేవరేజెస్, పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీలు పట్టణంలో కలెక్టరేట్ నుండి బిటిఎస్, ప్రకాశం బజార్, మైసయ్య సర్కిల్ నుండి పెదగడియారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ 1996 సంక్షేమ చట్టం1976 వలస కార్మికుల సంక్షేమ చట్టాలను రద్దు చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న అమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా పెన్షన్ సౌకర్యం కల్పించే విధంగా హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే గుర్తింపు కార్డులు పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ ర్యాలీలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి హమాలీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అవురేషు మారయ్య కాడింగ్ రవికుమార్, బేవరేజెస్ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చల్ల యాదయ్య కార్యదర్శి లొడంగి ఉపేందర్, ఎఫ్సీఐ అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పల్లె నగేష్, కోశాధికారి వట్టిపల్లి వెంకన్న, నకేరేకంటి సత్తయ్య, శ్రీనివాస్, పాండు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల చట్టాలతో మోడీ దగా
### దేశ ఆర్థిక స్వావలంబనకే ముప్పు
### మోడీ గద్ద దిగాలని కార్మిక నేతల డిమాండ్ - కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

**నల్లగొండ, ఫిబ్రవరి 16.( క్విక్ టుడే) :**





కేంద్ర బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాల రద్దు చేసి హక్కులు కాలరాస్తున్న విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో సిఐటియు, ఐ ఎన్ టి యు సి, ఏ ఐ టి యు సి ,ఐ ఎఫ్ టి యు, బి ఆర్ టి యు, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది కార్మికులతో పెదగడియారం దగ్గర నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఐ ఎన్ టి యూ సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమన్న లు మాట్లాడుతూ బిజెపి మోడీ కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా నూతన చట్టాలను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చడానికి తీవ్ర కుట్రలు చేస్తున్నారని అన్నారు. కార్మికుల పనిగంటలు ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచుతూ కార్మికులకు కనీస వేతనాలు పెన్షన్ పెంచకుండా మరో ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు ప్రధాని మోడీ నల్ల చట్టాలతో దేశంలోని కార్మికులను రైతులను మోసం చేస్తున్నారని ఢిల్లీ రాజధాని లో రైతులు కార్మికులు నిరసన కార్యక్రమాలు చేయకుండా ఢిల్లీ లోకి ప్రవేశించకుండా పోలీసుల తోటి నేటి ఫిరంగులు భాష గోళాలు రోడ్లపై ఇనుప మేకులు భారీ కేడ్లు సిమెంటు గోడలు పెట్టి రహదారులను మూసి వేశారని అయినప్పటికీ వేలాది మంది రైతులు కార్మికులు రాజధానిలోకి ప్రవేశించారని అన్ని రకాలుగా అష్టదిగ్బంధనం చేసి కార్మికులు రైతులు తలపెట్టిన జాతీయ సమ్మె గ్రామీణ బంధు విజయవంతమైందని వారన్నారు బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రతి పౌరుడికి 15 లక్షల రూపాయలు బ్యాంకులో వేస్తామని వంటి వాగ్దానాలు మరిచి ప్రజల జీవితాలు అతులాకుతులం మార్చారని ఆరోపించారు కార్పొరేట్లకు రెండు లక్షల కోట్లకు పైగా బ్యాంకు రుణాలను మాఫీ చేసి కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఆర్ ఆచారి, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడీ దేశ ప్రజలపై అధిక ధరలు పెంచి పన్నుల వాటాను 243 శాతానికి పెంచాలని అన్నారు.

ఈ ధర్నాకు ఐఎన్టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినుద్దీన్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పాణ్యం వెంకట్రావు, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి, ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షులు రావుల వీరేష్ ల అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిశాల వెంకన్న ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు నాయకులు ఇందూరు సాగర్, బి ఆర్ టి యు యనమల్ల వెంకటేశం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కత్తుల ఈశ్వర్ కుమార్, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాయకురాలు కే విజయలక్ష్మి, సరిత, రెండవ ఏఎన్ఎం జిల్లా కార్యదర్శి పద్మ, గీతా రాణి, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బైరబోయిన బిక్షం , ఎల్ఐసి ఏఓఐ నాయకులు నలపరాజు సైదులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు బాసాని వెంకటయ్య, కె శ్యాంసుందర్, వివిధ సంఘాల నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ , అవుట రవీందర్, జమాలుద్దీన్, నరసింహారెడ్డి, ఔరేశు మారయ్య, సలివోజు సైదాచారి, విశ్వనాధుల లెనిన్ ,గుండె రవి, రేవెల్లి యాదయ్య, నళిని,పల్లె నగేష్, శంబిరెడ్డి, సైదులు, హనుమంతు నాయక్, కత్తుల యాదయ్య, ఉపేందర్ , చంద్రమ్మ లింగమ్మ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# రైతే రాజంటూ రైతుకు వెన్నుపోటు పొడిచిన మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**నల్లగొండ, ఫిబ్రవరి 16 (క్విక్ టుడే) :**

దేశంలో బీజేపీ మోడీ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వెన్నుపోటు పొడిచిందని, అనేక త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి కార్పొరేట్ అనుకూల, మతతత్వ, ఫాసిస్ట్ విధానాలను అనుసరిస్తుందని అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రావుల వీరేశ్ లు అన్నారు. నల్లగొండ పట్టణంలో ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా అఖిల భారత రైతు-కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఇఫ్టూ జిల్లా నాయకులు రావుల వీరేశ్ లు పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో దేశ సంపదను, వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు అమ్మేస్తున్నారని విమర్శించారు.రైతన్న సమస్యలను పరిష్కరించాలని,మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గత రెండు రోజులు గా ఢిల్లీలో ర్యాలీ చేస్తున్న రైతులపై నరేంద్ర మోడీ ప్రభుత్వ ధమనకాండ కొనసాగిస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ, రైతాంగ,కార్మిక సంఘాల డిమాండ్లను నెరవేర్చాలని జాతీయ గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మె నిర్వహిస్తుందని అన్నారు. రైతులకు మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని మొత్తం కార్పొరేట్ కరణ చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని,రైతు పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కల్పించే పరిస్థితుల్లో




లేరని,కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తుందని,పని గంటల విధానం పెంపొందిస్తుందని వారన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాదం మీద దృష్టి పెట్టకుండా ప్రజల సమస్యల పరిష్కారం వైపు ఆలోచన చేయాలని అన్నారు. రైతాంగ కార్మిక సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కార్మిక హక్కులు కలరాస్తూ 4 చట్టాలను తీసుకువచ్చి కార్మికరంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో %ూ×ఖమీూ, ×ఖీఖ, ూఐూఖ, ూ% సంఘాల నాయకులు కల్లూరి అయోధ్య,బీరెడ్డి సత్తిరెడ్డి, జానపాటి శంకర్,రావుల వీరేశ్,బి.వి చారి,దాసరి నర్సింహా, పోలె పవన్,దొ%శీ%డ మధు,పోట్లపల్లి రామకృష్ణ, క్రాంతి,షేక్ అఫ్జల్,గోవింద్ అశోక్,ఇంద్రకంటి రవి,తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవలాల్

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (క్విక్ టుడే) :** నల్గొండ ప్రభుత్వ హాస్పిటల్ లో సంత్ సేవాలాల్ 285వ జయంతి సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ నందు ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో, పేదలకు వృద్ధులకు బాలింతలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ సంతు సేవాలాల్ గిరిజనుల ఆరాధ్య దైవం, ఆయన గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కోసం ప నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో భిన్న వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషిచేసిన మహనీయులు సంతు సేవాలాల్ అని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాస్పిటల్ సూపర్డెంట్ లచ్చు నాయక్, ఇండియా బంజారా సేవ సంఘం రాష్ట్ర సెక్రెటరీ కొర్ర రామ్ సింగ్, తెలంగాణ ఎరకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహా . . సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్,చిత్రం శ్రీను, విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అలంపల్లి కొండల్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వంగాల బిక్షమయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, నవీన్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చు నాయక్



**నల్లగొండ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి 16 (టుడే క్విక్) :** నల్లగొండ ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ లచ్చు నాయక్ ఏసీబీకి చిక్కారు. నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి మందులు సరఫరా చేసే కాంట్రాక్టర్ రాపోలు వెంకన్న నుండి రూ.3 లక్షల లంచం డిమాండ్ చేశారు. సూపరింటెండెంట్ లచ్చు నాయక్ ఇబ్బంది పెట్టడంతో ముందుగానే ఏసీబీ అధికారులకు సంప్రదించారు. లచ్చు నాయక్ ఇంట్లో శుక్రవారం డబ్బులు ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇక ప్రభుత్వ మెడికల్ కాలేజీ పై ఏసీబీ ఫోకస్ గత ఐదేళ్లుగా కాలేజీలో కొనసాగిన అవినీతి అక్రమాలపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. త్వరలో కాలేజీ అధికారులపై ఏసీబీ దాడులు కొనసాగించనున్నట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.

# వేద పాఠశాలలో ఘనంగా రథసప్తమి వేడుకలు



**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 16. (క్విక్ టుడే) :** నల్లగొండ పట్టణం పానగల్ లో ఉన్నటువంటి వేద విజ్ఞాన పాఠశాలలలో శుక్రవారం రథసప్తమి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మనగుడి రథసప్తమి సూర్య నమస్కారాల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు కరుణాకర్ గురూజీ సమక్షంలో 60 మంది వేద విద్యార్థులు పాల్గొని సూర్య నమస్కారాల మంత్రాల తోటి సూర్యనమస్కారాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రతినిధులు నాయక్, తోగోటి రమేష్ చారి తదితరులు పాల్గొన్నారు

# స్వయం ఉపాధి సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




**నల్లగొండ. ఫిబ్రవరి 16.(క్విక్ టుడే ) :** స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ఎన్నో సబ్సిడి పథకాలు అమలు చేస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు కోరారు. నల్గొండలోని అమిగోస్ ఆక్వా టెక్నాలజీస్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్రోచెర్ ను శుక్రవారం అమిగోస్ సంస్థ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా డా.కేశవులు మాట్లాడుతూ చేపలసాగు, రొయ్యల సాగు, కోళ్ల పెంపకం, సమీకృత వ్యవసాయం, తదితర 272 అంశాలలో సబ్సిడీలు వున్నాయని వివరించారు. ఆసక్తి వున్న నిరుద్యోగులు నల్గొండలో అమిగోస్ ఆక్వా టెక్నాలజీస్ ఇంటర్నేషనల్ సంస్థలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ %వీ.ఇ%. హరిప్రసాద్, ఛైర్మెన్ రామకృష్ణ, మార్కెటింగ్ మేనేజర్ ప్రదీప్, నాగార్జునసాగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి



**నల్లగొండ, ఫిబ్రవరి 16 (క్విక్ టుడే) :** కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి 200 రోజుల పని దినాలు రోజు కూలి 600 కు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ మండలం జి చెన్నారంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ ప్రభుత్వ ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతూ కార్మిక చట్టాలను మార్పు చేస్తూ ప్రజలను బానిసలుగా మారుస్తున్నారని ఆరోపించారు నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయడంలో మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం పార్లమెంట్లో ఆమోదించాలని సమాన పనికి సమాన వేతనం అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కట్ట అంజయ్య గ్రామపంచాయతీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు సిఐటియు వివిధ రంగాల కార్మికులు జిల్లపల్లి మంగా బొల్లం సత్తయ్య సైదులు ఉప్పునూతల శ్రీను, శైలజ, శ్రీశైలం, మారగోని అంజయ్య, మేడగోని మారయ్య లింగమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన అడిషనల్ ఎస్పీని సన్మానించిన జగిని వెంకన్న



**నల్లగొండ, ఫిబ్రవరి 16 (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పి గా రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా గత 65 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న, జగిని సేవల గురించి, ప్రతీ సంవత్సర%శీ% చలివేంద్రంలు, బారికేడ్స్,సిట్టింగ్ బెంచెస్, వినాయక మట్టి విగ్రహాల పంపిణి, ప్రజా సేవా కార్యక్రమం ల గురించి వివరించారు. "జగిని దంత శాల" ద్వారా కూడా బీదవారికి ఉచిత ట్రీట్మెంట్, సేవలు అందిస్తున్నామని డాక్టర్ జగిని ఆదిత్య తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి రాములు నాయక్, జగిని వెంకన్నను అభినందించి నారు.

# ఈనెల 19న నల్లగొండ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 16 (క్విక్ టుడే) :** షెడ్యూల్డ్ కులాలు, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును బిజెపి పార్టీ ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలలోనే ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్పి) సూర్యపేట, నల్లగొండ జిల్లాల అధ్యక్షులు



యాతాకుల రాజయ్య మాదిగ, బకరం శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ పట్టణ కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈనెల 19న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నల్లగొండ పట్టణంలోని జె.ఎస్.ఎం ఫంక్షన్ హాల్ లో జరుగు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. కావున నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం సదస్సు ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పోలేని యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తుల సన్ని, జిల్లా సహాయ కార్యదర్శి తరి ఏడుకొండలు, జిల్లా సీనియర్ నాయకులు మల్లెపల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 16. (క్విక్ టుడే) :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తగూడెం నందు ఫిబ్రవరి 16న స్వపరిపాలన దినోత్సవం వేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, గ్రామ సర్పంచ్ నుండి మండల స్థాయి జిల్లా స్థాయి అధికారులుగా శాసనసభ్యులుగా, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా, వివిధ పదవులను పోషించారు. ఇంకొందరు ఉపాధ్యాయుల పాత్రను పోసించి తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నతరగతి విద్యార్థులు అయినప్పటికీ మంత్రులు ఎమ్మెల్యేలు బాణాసంచాల పేలుళ్ల మధ్య ఘనంగా పాఠశాల ఆవరణలో ప్రవేశించారు. కలెక్టర్ గారు మధ్యాహ్న భోజన పథకాన్ని పాఠశాల మరుగుదొడ్లను పాఠశాల ఆవరణను సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కూకుట్ల నరసింహ, స్థానిక హై స్కూల్ సీనియర్ టీచర్ ఓరుగంటి శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి కుకుట్ల నరసింహ మాట్లాడుతూ నేడు మీరు ఏవైతే పాత్రలు పోషించారో నిజ జీవితంలో కూడా ఆ విధంగా గొప్పగా ఎదగాలని కోరుకుంటూ చిన్నారులకు ఆశీస్సులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు %ూ%. భాను ప్రకాష్ , ఉపాధ్యాయులు ఆదిమల్ల మణిరాజు , %ు%.వేణుగోపాల్ రావు , అంగన్వాడి టీచర్లు యం. మౌనిక బి సుకన్, తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది తదుపరి క్లీన్ హెూమ్ -గ్రీన్ హెూమ్.ప్రోగ్రాం ఆర్గనైజర్ అదిమల్ల మణిరాజు సహకారంతో మండల విద్యాధికారి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

# గుండాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రామీణ క్రీడోత్సవాలు



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శని ఆది సోమవారం గ్రామీణ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నామని ఈ క్రీడల ను ప్రోత్సహిం చ వలసిన బాధ్యత మనందరిపై ఉందని పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు వీరసరపు యాదగిరి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరం ఉందన్నారు. గతంలో వచ్చిన కరోనా తో గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే క్రీడలు వివిధ కారణాలతో వాయిదాపడ్డాయని ఇప్పుడు పాఠశాల ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని గ్రామీణ ప్రాంత క్రీడలు కబడ్డీ వాలీబాల్ సీనియర్ జూనియర్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకొని ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందాలని అన్నారు. మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు ఎలిపెద్ది రాంరెడ్డి తాడిశెట్టి చంద్రయ్య, రామచంద్రయ్య, పి ఈ టి మోతే నర్సిరెడ్డి వారిని స్మరించుకుంటూ ఈ కార్యక్రం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి షర్ఫుద్దీన్, సి ఆర్ పి లింగయ్య, ఇమ్మడి దశరథ, సిరాజుద్దీన్, దొడ్డబోయిన నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి మాతను పూజిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారు

## – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి, క్విక్ టుడే :** సరస్వతి మాతను పూజిస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతి అమ్మవారి విగ్రహా ప్రతిష్టా కార్యక్రమంలో సరస్వతి అమ్మవారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారికి దండా, పట్టు చీర, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. వాక్ బుద్ధి, వివేకం, విద్య, కళలు, విజ్ఞానం వీటిన్నింటికీ సరస్వతి దేవిని ఆది దేవతగా పూజిస్తామన్నారు. హిందూ దేవత మూర్తులలో సరస్వతి దేవిని చదువుల తల్లిగా ఆరాధిస్తామని అన్నారు. విద్యార్థులంతా మంచి చదువులు చదివి ఉన్నతస్థాయికి వెళ్లాలని కోరుకున్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# మేడారం జాతరకు భారీ బందోబస్తు

## బందోబస్తులో 14000 మంది పోలీసులు
## 500 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా!

**మేడారం,ఫిబ్రవరి16:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతర. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. అందుకనుగుణంగానే ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తుంటుంది. ఈ ఏడాది నేర రహితంగా నిర్వహించాలని భావిస్తున్నట్లు ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శబరీష్ మీడియాకు తెలిపారు. 20 సెక్టార్లలో నాలుగు కిలోమీటర్ల మేర జాతర నిర్వహించనున్నట్లు, ట్రాఫిక్ సజావుగా




ఉండేలా ప్రత్యేక ట్రాఫిక్ వింగ్‌ని నియమించారు. జాతరలో మొదటిసారిగా పోలీసు సిబ్బంది ఎల్ అండ్ టి నుండి కొత్త సాంకేతికతను ఉపయోగించుకుంటారు. ఇది సమస్యల గురించి మేడారంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను హెచ్చరిస్తుంది. అధికారులు స్పందించడానికి, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు వీలు కల్పిస్తుంది. అంతేకాదు.. 500 సీసీటీవీ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు.జిల్లా ఎస్పీ మీడియాతో విషయాలు వెల్లడిస్తూ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) నుండి 500 మందికి పైగా పోలీసులకు వివిధ విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ అధికారులు బృందాలుగా ఏర్పడి నేరాల హాట్‌స్పాట్‌లను గుర్తిస్తారు. సురక్షితమైన ఊరేగింపును నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారు. రద్దీని కంట్రోల్ చేయడానికి, భక్తుల కదలికలను గమనించడానికి ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. దేవతల రాక సందర్భంగా ఎలాంటి తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్‌లను ఏర్పాటు చేశారు. ములుగులోని గట్టమ్మ దేవాలయం–మేడారం మధ్య 12 ట్రాఫిక్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 21 నుండి 24 వరకు, విఐపిలు, వివిఐపిలు ప్రార్థనలు చేయడానికి సందర్శిస్తారు. ఇద్దరు డీఐజీలు, 20 మంది ఎస్పీలు, 40 నుంచి 50 మంది ఏఎస్పీలు, 150 మంది డీఎస్పీలు, 400 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు (సీఐలు), 900 మంది స్పెషల్ ఇన్‌స్పెక్టర్లు, 1,000 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లు (ఎస్ఐలు) సహా 14,000 మంది పోలీసులు రాత్రింబవళ్లూ పని చేస్తున్నారని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర నిర్వహణ కోసం నూతనంగా నియామకమైన కమిటీ చైర్మన్ తో సహా 14 మంది సభ్యులు సమ్మక్క సారక్క దేవతల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు.. మంత్రి సీతక్క సమక్షంలో వారంతా బాధ్యతలు స్వీకరించి ప్రమాణం చేశారు.. జాతర నిర్వహణలో మా వంతు పాత్ర పోషిస్తామని ప్రమాణం చేశారు. ఉత్సవ కమిటీలో గిరిజన – గిరిజనేతరులకు అవకాశం కల్పించిన మంత్రి సీతక్క.. పార్టీలకతీతంగా జాతర సక్సెస్ లో భాగస్వామ్యం కావాలని కోరారు.. ఉత్సవ కమిటీ నియామకాన్ని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# నేడు జీఎస్ఎల్వీ–ఎఫ్14 రాకెట్ ప్రయోగం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి16:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) షార్ కేంద్రంలోని రెండో ప్రయోగ వేదిక నుంచి శనివారం సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ ఎఫ్–14 రాకెట్‌ను ప్రయోగించనున్నారు. మధ్యాహ్నం ఈ క్రమంలో ఈరోజు మధ్యాహ్నం 2.05 గంటలకు కౌంట్ డౌన్ మొదలైంది. 27 గంటల 30 నిమిషాల కౌంట్ డౌన్ అనంతరం.. రేపు సాయంత్రం 5.35 గంటలకు శ్రీహరికోటలోని రెండో ప్రయోగ వేదిక నుంచి రాకెట్ ను నింగిలోకి పంపనున్నారు శాస్త్రవేత్తలు.ఈ రాకెట్ ద్వారా 2 వేల 275 కిలోల బరువు కలిగిన %×చీూాు–3ఓూ% అనే ఉపగ్రహాన్ని ఇస్రో ప్రయోగిస్తుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఈ సమాచార ఉపగ్రహం ద్వారా భూమి ఉపతరితలం, పర్యావరణాన్ని పర్యవేక్షించడం, వాతావరణ ప్రొఫైల్ డేటాను అందించడం, డేటా సేకరణ, వ్యాప్తిని సులభతరం చేయడం, ఉపగ్రహ సహాయక శోధన, రెస్క్యూ సేవలను అందించడం ఈ మిషన్ ముఖ్యమైన లక్ష్యాలు. దీని అభివృద్ధిలో భారత్‌కు చెందిన పలు కంపెనీలు ముఖ్య పాత్ర పోషించాయి. ఇది షార్ కేంద్రం నుంచి 92వ ప్రయోగం కాగా.. జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో 16వ ప్రయోగం పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో క్రయోజనిక్ ఇంజిన్లు తయారు చేసుకుని చేస్తున్న 10 వ ప్రయోగం కావడం విశేషం అని ఇస్రో శాస్త్రవేత్తలు వెల్లడించారు.

# కవిత లిక్కర్ స్కామ్ కేసు



ప్రత్యేకంగా విచారిస్తామని తెలిపింది. లిక్కర్ కేసులో ఈడీ ఇచ్చిన నోటీసులను కవిత గతేడాది సుప్రీంకోర్టులో సవాలు చేశారు. తనపై ఈడీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరారు. ఈ పిటిషన్ ను పరిశీలించిన జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్ ల బెంచ్ ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. అయితే.. సుప్రీంకోర్టులో మహిళల ఈడీ విచారణ కేసు విచారణ పెండింగ్ లో ఉండటంతో లిక్కర్ కేసులో ఈడీ నోటీసులకు కవిత గైర్హాజరవుతున్నారు. కాగా.. ఢిల్లీ మద్యం కేసులో భాగంగా గతేడాది మార్చిలో కవితను ఈడీ అధికారులు మూడు రోజుల పాటు సుదీర్ఘంగా విచారించారు. ఈ క్రమంలో ఈడీ కార్యాలయం వద్ద కాకుండా మహిళ కాబట్టి తనను ఇంటి వద్దే విచారించాలని కోరుతూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విషయం కోర్టు పరిధిలో ఉన్నందున తాను విచారణకు హాజరు కాలేనని కవిత ఈడీ అధికారులకు సమాచారం ఇచ్చారు. విచారణకు హాజరు కాలేనన్న కవిత సమాధానంపై ఈడీ అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తాం**
**అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపు**
**త్వరలోనే విధివిధానాలు రూపకల్పన**
**దళిత బంధుపై అసెంబ్లీలో భట్టి కీలక ప్రకటన**



**హైదరాబాద్,ఫిబ్రవరి16:** ఎస్సీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అభయహస్తం కింద రూ.1,000 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరిగాయని, విధివిధానాలు రూపొందించిన తర్వాతే పథకాన్ని ముందుకు తీసుకువెళతామని చెప్పారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు అసెంబ్లీలో భట్టి సమాధానమిస్తూ.. ప్రభుత్వం ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చినందున ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. కేటాయింపులు చేసినా గత ప్రభుత్వం రూ.17 వేల కోట్ల నిధులు విడుదల చేయడంలో విఫలమైందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందిరమ్మ గృహాలు, బడ్జెట్ కేటాయింపులపై భట్టి మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో ప్రభుత్వం తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతిపక్ష నేతల సూచనలను స్వాగతించిన డిప్యూటీ సీఎం, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందని , ఈ క్రమంలోనే టీఎస్‌పీఎస్సీ ప్యానెల్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కమిషన్‌కు అవసరమైన సిబ్బందిని నియమించిన తర్వాత నోటిఫికేషన్‌లు జారీ చేస్తామని చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రూ.7,11,911 కోట్ల బడ్జెట్‌యేతర అప్పులు చేసిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై ప్రతిపక్షాలకు ఇచ్చిన సమాధానంలో, మొత్తం ఆరు హామీలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. %ఖీ=దీవీ% పరిమితుల ప్రకారం రుణం తీసుకోవాలన్నారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చాలని చెప్పారు. రైతు భరోసాకు రూ.15,075 కోట్లు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకానికి రూ.7,740 కోట్లు, గృహజ్యోతికి రూ.2,418 కోట్లు, మహాలక్ష్మి గ్యాస్‌కు రూ.723 కోట్లు సహా ఆరు హామీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.53,196 కోట్లు కేటాయించిందని భట్టి తెలిపారు.

# హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి

**అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు**
**నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారు**
**ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి**
**అసెంబ్లీలో స్పందించిన అక్బరుద్దీన్ ఒవైసీ**

**హైదరాబాద్,ఫిబ్రవరి16:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో హైదరాబాద్‌లో వీధికుక్కల దాడి అంశాన్ని లేవనెత్తారు ఏఐఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఒవైసీ. ఆయన ప్రసంగిస్తూ, "హైదరాబాద్‌లో కొత్త జాతి కుక్కలు కనిపిస్తున్నాయి. అవి ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు." నగరంలో వీధికుక్కల దాడి వల్ల చిన్నారులు చనిపోతున్నారని, వాటి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఒవైసీ కోరారు. నగరంలోని పలు ఘటనల తర్వాత



అక్బరుద్దీన్ ఒవైసీ ఈ ప్రకటన చేయడం మరోసారి చర్చనీయాంశమైంది. తాజాగా శంషాబాద్‌లో ఏడాదిన్నర చిన్నారిని వీధికుక్కలు కొరికి చంపాయన్నారు. గత నెలలో, మణికొండ శ్రీనివాసనగర్ కాలనీలో మరో సంఘటన జరిగిందని గుర్తు చేశారు. తన తల్లితో కలిసి కిరాణా షాపుకు వెళ్లిన ఒక పిల్లవాడిని వీధికుక్కలు గాయపరచాయన్నారు. డిసెంబరులో, దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన ప్రత్యేక సంఘటనలో ఒక బాలుడు వీధికుక్క దాడితో తీవ్రంగా గాయపడ్డాడని వివరించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వీధికుక్కల దాడి నేపథ్యంలో అక్బరుద్దీన్ ఒవైసీ తెలంగాణ అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వం హైదరాబాద్‌లో వీధికుక్కల దాడులను తక్షణమే నిరోధించాలన్నారు. నగరంలో పలుమార్లు వీధికుక్కల దాడులు జరుగుతున్నా సమస్య పరిష్కారానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో వీధికుక్కల సంఖ్య పెరుగుతూ.. నివాసితులకు ముప్పు కలిగిస్తోందని వివరించారు. వేసవి కాలం సమీపిస్తున్నందున, పెరిగిన ఉష్ణోగ్రతల కారణంగా కుక్కలు మరింత రెచ్చిపోయే అవకాశం ఉందని, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ముందుగానే నివారించడానికి సంబంధిత అధికారులు శరవేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ప్రభుత్వం తక్షణమే స్పందించి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా...

రాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా రామ్‌జీ గోండు పోరాడారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లో రామ్ జీ గోండు పేరుతో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని.. దేశవ్యాప్తంగా పది ట్రైబల్ మ్యూజియంలు ఏర్పాటు చేస్తున్నామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో మ్యూజియంకు పనులు జరుగుతున్నాయన్నారు. ఆనాటి కేసీఆర్ ప్రభుత్వం వల్ల తెలంగాణలో మ్యూజియం ఏర్పాటు ఆలస్యమైందని విమర్శించారు. కేసీఆర్‌కు ఎన్ని లేఖలు రాసినా స్పందన లేదన్నారు.ఇవాళ ట్రైబల్ మ్యూజియంకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ములుగులో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం గిరిజన విశ్వవిద్యాలయంకు భూమి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేసిందన్నారు. గిరిజన విశ్వవిద్యాలయం వల్ల విద్యా, ఉపాధి అవకాశాలు మెరుగు పడుతాయని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 900కోట్లు మొదటి ఫేజ్‌లో గిరిజన యూనివర్శిటీకీ కేటాయించామన్నారు. రూ.420కోట్లతో 17ఏకలవ్య పాఠశాలలను తెలంగాణలో ప్రారంభించామని తెలిపారు. మేడారం జాతరకు 3 కోట్ల వరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. గిరిజనులకు భూముల హక్కులను కూడా కల్పిస్తున్నామన్నారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు.

# మార్చి 31న జెన్‌కో ఏఈ, కెమిస్ట్ రాత పరీక్ష

**హైదరాబాద్,ఫిబ్రవరి16:** తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్(జెన్‌కో)లో అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ), కెమిస్ట్ ఉద్యోగాల నియామకాలకు సంబంధించిన రాత పరీక్ష తేదీలు విడుదలయ్యాయి. మార్చి 31వ తేదీన ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరగనుంది. హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో పరీక్ష నిర్వహించనున్నారు. మూడు షిఫ్టుల్లో పరీక్ష జరుగుతుంది. మొదటి షిఫ్ట్ ఉదయం 9.00 గంటల నుంచి 10.40 (మెకానికల్/ కెమిస్ట్) వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 1 గంట నుంచి 2.40 గంటల వరకు (ఎలక్ట్రికల్), మూడో షిఫ్ట్ సాయంత్రం 5 గంటల నుంచి 6.40 గంటల వరకు (సివిల్/ ఎలక్ట్రానిక్స్) జరుగుతుంది. కాగా ఈ నోటిఫికేషన్ కింద తెలంగాణ రాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలో మొత్తం 339 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు, 60 కెమిస్ట్ పోస్టులను ప్రత్యక్ష, రెగ్యులర్ నియామకాల పద్ధతిలో భర్తీకి సంస్థ యాజమాన్యం ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఉన్న పాత విద్యుత్ కేంద్రాలతోపాటు రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్వహణకు అవసరమైన పోస్టులను భర్తీ చేస్తున్నట్టు సంస్థ తెలిపింది.దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్స్ (సీఆర్‌పీ ఎస్‌పీఎల్–%శ×××%) ఉద్యోగాల భర్తీకి సంబంధించి ఇటీవల మెయిన్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ఫలితాలను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్) తాజాగా విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేసి ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కాగా జనవరి 28వ తేదీన దేశ వ్యాప్తంగా ఉన్న పలు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్ష జరిగింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 1402 ఐటీ ఆఫీసర్, అగ్రికల్చరల్ ఫీల్డ్ ఆఫీసర్, రాజ్‌భాష అధికారి, లా ఆఫీసర్, హెచ్ఆర్/ పర్సనల్ ఆఫీసర్, మార్కెటింగ్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ప్రిలిమినరీ, మెయిన్ రాత పరీక్షలు, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన, మెడికల్ ఎగ్జామ్ ఆధారంగా అభ్యర్థుల తుది ఎంపిక ఉంటుంది.

# 'రాజధాని ఫైల్స్' సినిమా విడుదలకుఓకే

## గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎపి హైకోర్టు

**హైదరాబాద్,ఫిబ్రవరి16:** 'రాజధాని ఫైల్స్' సినిమా విడుదలకు ఏపీ హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెన్సార్ బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన ధ్రువపత్రాలను పరిశీలించిన ఉన్నత న్యాయస్థానం.. స్టే కొనసాగించేందుకు నిరాకరించింది. నిబంధనల మేరకు అన్ని సర్టిఫికెట్లు జారీ చేశారని స్పష్టం చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను హైకోర్టు వాయిదా వేసింది.సీఎం జగన్, ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఈ సినిమాను తీశారని.. గతేడాది డిసెంబర్ 18న సీబీఎఫ్‌సీ జారీ చేసిన ధ్రువపత్రాన్ని రద్దు చేయాలంటూ వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ఇటీవల హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ నెల 13న విచారణ జరిపిన కోర్టు.. సినిమా ప్రదర్శనను తాత్కాలికంగా నిలువరిస్తూ గురువారం మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. దీంతో ఏపీలో సినిమా ప్రదర్శిస్తున్న థియేటర్లపై రెవిన్యూ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహించి అప్పటికప్పుడు ప్రదర్శన నిలుపుదల చేయించారు. ఈనెల 15న సినిమా విడుదల కావాల్సి ఉండగా.. విడుదలను నిలిపివేయాలంటూ హైకోర్టు గురువారం స్టే విధించిన విషయం తెలిసిందే. సినిమాకు సంబంధించిన పూర్తి రికార్డులను అందజేయాలని న్యాయస్థానం ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ రోజు (గురువారం) సినిమా నిర్వాహకులు.. సెన్సార్ బోర్డ్ సర్టిఫికేట్‌లు, రికార్డ్‌లను కోర్టుకు సమర్పించారు. దీంతో అన్ని సక్రమంగానే ఉన్నాయని, సినిమా విడుదలకు ఎలాంటి అభ్యంతరం లేదంటూ హైకోర్టు తేల్చిచెప్పిం. ఆంధ్రప్రదేశ్ రాజధాని నేపథ్యంలో రాజధాని ౖ÷ల్స్ చిత్రాన్ని భానుప్రకాశ్ తెరకెక్కించగా.. కంఠంనేని రవిశంకర్ నిర్మించారు. ఈ చిత్రంలో వినోద్ కుమార్, వాణీ విశ్వనాథ్ నటించారు. రాజధాని ఫైల్స్ సినిమా విడుదలను నిలువరించాలంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చేందుకు ఈ సినిమా తీశారని, సెన్సార్ బోర్డు జారీ చేసిన ధ్రువపత్రాన్ని రద్దు చేయాలని అప్పిరెడ్డి కోరారు. చిత్రంలోని పాత్రలు ముఖ్యమంత్రి జగన్, ఎమ్మెల్యే కొడాలి నాని, తదితరులను పోలి ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ వాదనలు వినిపించారు. . వైఎస్సార్‌సీపీని చులకన చేయాలనే ఉద్దేశంతో ఈ మూవీని నిర్మించారని ఆరోపించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దీన్ని నిర్మించారన్నారు. ఈ సినిమాలో కించపరిచేలా సన్నివేశాలు లేవని సినిమా నిర్మాతల తరపున లాయర్ వాదించారు. ఇప్పటికే ఈ మూవీ పరిశీలించిన కమిటీ కొన్ని సన్నివేశాల తొలగింపునకు సూచించగా, తాము రివిజన్ కమిటీని ఆశ్రయించామన్నారు. ఆ కమిటీ సూచించిన మేరకు కొన్ని సన్నివేశాలను తొలగించామని తెలిపారు. గతేడాది డిసెంబర్లో సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేస్తే వైఎస్సార్‌సీపీ ఇప్పుడు పిటిషన్ దాఖలు చేయడంపై అభ్యంతరం తెలిపారు.

# కులగణనకు బిఆర్ఎస్ మద్దతు

**సమగ్ర చర్చ జరగాలన్న గంగుల**
**అసెంబ్లీ చర్చ తీరుపై అక్బరుద్దీన్ అసంతృప్తి**

**హైదరాబాద్,ఫిబ్రవరి16:** అసెంబ్లీలో కులగణన తీర్మానానికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. తీర్మానంపై బీఆర్ఎస్ తరఫున మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడారు. కులగణన పకడ్బంధీగా నిర్వహించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గంగుల సూచించారు. అదేవిధంగా కులగణనపై తీర్మానం మాత్రమే కాదు చట్టం చేస్తే బాగుంటుందని అన్నారు. భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా కులగణన చట్టం ఉండాలని, ఎలాంటి కోర్టు కేసులకు అవకాశం ఉండకూడదని గంగుల సూచించారు. కులగణన పూర్తికాగానే వెంటనే చట్టం చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. కులగణన తర్వాత చట్టం ఎలాంటి పథకాలు అమలు చేయనుందో ముందే చెప్పాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఎంబీసీలను మొదటి గుర్తించినదే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గంగుల చెప్పారు. ఎంబీసీలకు మంత్రి పదవి ఇవ్వాలని సూచించారు. బీసీ సబ్ఎ÷–లాన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీహార్లో ఇప్పిటికే కులగణన చేశారని, కానీ న్యాయపరమైన చిక్కులు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. అయితే రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరుపై ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా ప్రభుత్వ తీరుపై ఫైర్ అయ్యారు.

# బిఆర్ఎస్‌లో ఎన్డీఎలో చేరడం అబద్ధం – బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి16:** 8 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, 5మంది బీఆర్ఎస్ ఎంపీలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ ఎన్డీఏలో చేరుతోందని ఢిల్లీ నుంచి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. ఎట్టి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని.. ఇదంతా కేసీఆర్ ఆడుతున్న నాటకమని ఆయన అన్నారు. సాక్షాత్తు ప్రధాని మోదీనే వారి అవినీతిపై మాట్లాడారని బండి సంజయ్ పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడే కేసీఆర్‌ను ఎన్డీఏలో చేరుతామని అడిగితేనే చేర్చుకోలేదన్నారు.

# శ్రీ సరస్వతి శిశుమందిర్ లో ఘనంగా రథ సప్తమి కార్యక్రమం





**ముథోల్ :** మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో రథసప్తమిని పురస్కరించుకుని సూర్యభగవానుని చిత్ర పటానికి పూజలు నిర్వహించి జ్యోతిని వెలగించారు. అనంతరం విద్యార్థులు, ఆచార్యులు ,ప్రబంధకారిణి సభ్యులు "ఆది దేవా నమస్తుభ్యం ప్రసిదమమ భాస్కరా! దివాకరా నమస్తుభ్యం ప్రభాకరా నమస్తుతే !! అంటూ సూర్యనమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా సహ ఆచార్యులు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... సూర్యుని గమనం ఏడు గుర్రములు పూన్చిన బంగారు రథం మీద సాగుతుందని వేదాలు తెలుపుతున్నాయి. సూర్య గమనం ప్రకారం ఉత్తరాయనము, దక్షిణాయనము అని రెండు విధములు. ఆషాఢమాసము నుండి పుష్యమాసము వరకు దక్షిణాయనము. సూర్యరథం దక్షిణాయనంలో దక్షిణ దిశగా పయనిస్తుంది. తరువాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయన ప్రారంభ సూచకముగా రథసప్తమి అని పేరు వచ్చింది. అని రథ సప్తమి విశిష్టత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు సారథి రాజు , ప్రబంధ కారిణి సభ్యులు ఆచార్యులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 10.వ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన



**ముథోల్ :** మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలను 10.వ తరగతి ఇంటర్నల్ మార్కుల పరిశీలన బృందం మిర్జాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాధరరావు , గంగాధర్ సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టు నోట్స్ లను ఇంటర్నల్ మార్కుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. పారదర్శకంగా మార్కులు ఇచ్చారా లేదా అని తెలుసుకొనుటకు విద్యార్థులకు ప్రశ్నలు సందించి అడిగి తెలుసుకున్నారు. సంతృప్తిని వ్యక్తం చేసి వెరిఫికేషన్ సర్టిఫికేట్ ను ప్రధానాచార్యులు సారథి రాజు మరియు సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్ కి అందించారు.

# మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో పాలు పండ్లు పంపిణీ



**కరీంనగర్ :** మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ కార్పొరేషన్ 18వ డివిజన్ రేకుర్తిలో గల వృద్ధుల ఆశ్రమంలో తల్లిదండ్రుల సమానమైనటువంటి వృద్ధులకు మరియు చిన్నపిల్లల అయినటువంటి వికలాంగులకు వారి ఆరోగ్యం బాగుండాలని సేవా దృక్పథంతో పండ్లు పాలు అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు నార్త్ జోన్ అధ్యక్షులు ఆకుల చందు, జిల్లా అధ్యక్షులు అండె ప్రభాకర్ రెడ్డి ,, జిల్లా కార్యదర్శి మొగిలి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎగ్గడి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మన్నేశ్యామ్ కుమార్, మరియు మిల్కూరి తిరుపతిరెడ్డి, సేవా సభ్యులు వాసాల సురేష్, కలకొండ ప్రభాకర్ రెడ్డి వెలిచాల రవీందర్ ఆకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు,

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యం


**కార్మిక కర్షక సంఘాలతో దేశవ్యాప్త సమ్మె బంద్ ను జయప్రదం చేయడం జరిగిందని సీఐటీయు కాశీబుగ్గ కార్యదర్శి ఎ యాదగిరి**




**వరంగల్ న్యూస్:** ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మిక కర్షక సమ్మె సందర్భంగా కాశీబుగ్గ ఏరియా సిఐటియు కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ కాశిబుగ్గ ప్రాంతంలోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ తోరణం ముందు నుండి కార్మికులు రైతులతో నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో ధర్నా ను ఉద్దేశించి యాదగిరి మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతి ఘటనకు పూనుకోవాలని కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షిట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాల ఇంటింటికి వెళ్లి కాంపెయిన్ చేయాలని 2024 ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని జాయింట్ ప్లాట్ ఫారమ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఉద్యోగ సంఘాలు అఖిలభారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా అఖిల భారత స్థాయిలో నిర్ణయించాయి తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల సమ్మె గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చాం ఈ సందర్భంగా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్మికుల కర్షకుల తో సమ్మెను జయప్రదం చేశామని తెలిపారు

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రవిరాకుల ప్రసంగి చిలువేరు సుస్మిత జన్ను ప్రవీణ్ ఎస్కే పాషా కంది రవి జనగాం నాగరాజు ఏనుగంటి రాజలింగం సమ్మక్కశివకుమార్ గడ్డం రమేష్ సంగం శ్రీనివాస్ అనిత ప్రేమలత సీత శివాజీ గౌస్ పాషా వినయ్ కార్మికులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సీఎం గారూ మా గోడు ఆలకించండి సారూ: గొల్ల కురుమలు



**నల్లగొండ జిల్లా:** గొల్ల కురుమల ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్ల పంపిణీ పథకం తీసు కొచ్చామని చెప్పినప్పటికీ,కేవలం ఎన్నికల వచ్చినపుడు మాత్రమే హడావుడి చేసి, వారి నుండి డీడీలు కట్టించుకోడం,ఆ డీడీల ద్వారా వచ్చిన డబ్బులు పెట్టి కొద్దిమందికి గొర్లు పంపిణీ చేయడంతో క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా అమలు చేయడంలో విఫలమైందని అనేక విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.ఇదే తరహాలో గత సాధారణ ఎన్నికల ముందు ఎలాంటి ప్రణాళిక లేకుండా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని విచ్చలవిడిగా ఒకే ఇంట్లో ఇద్దరి ముగ్గరి చొప్పున వందలాది మంది చేత ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా డీడీలు కట్టించుకున్నారని,కానీ, వారిలో కేవలం ఎన్నికల ముందు ఓ పది శాతం మందికి గొర్లు పంపిణీ చేసి,ఎన్నికల్లో గెలిచాక మిగతా వారికి అందజేస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిర్రని వాపోతున్నారు. దీంతో వడ్డీలకు డబ్బులు తెచ్చి గొర్లకు డీడీ కట్టిన గొల్ల కురుమల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందని,రోజురోజుకీ వడ్డీభారం పెరుగుతుందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొర్ల పంపిణీకి సంబంధించి ఏదో ఒక నిర్ణయం తీసుకొని గొర్లను అయినా ఇవ్వండి లేదంటే మా డబ్బులు మాకైనా ఇప్పించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.జర మా గురించి ఆలోచించండి సారూ అంటూ గుర్రంపోడ్ మండలం బుడ్డరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొమ్ము లింగయ్య అంటున్నారు.మేము గత సంవత్సరం మే నెలలో రూ.43,750 పెట్టి డీడీ కట్టినం.ఎన్నికల ముందు చాలాసార్లు గొర్ల యూనిట్ల మంజూరు గురించి సాగర్ మాజీ ఎమ్మెల్యే భగత్ ని అడిగినా సరిగ్గా స్పందించలేదు.కొద్ది మందికే గొర్లు మంజూరు చేసి ఆపేసిర్రు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమల పక్షాన ఆలోచించి గొర్ల యూనిట్లు మంజూరు చేస్తే బాగుంటదని వేడుకుంటున్నాడు.

# ఆటో కార్మికుల బంద్

**కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ ఆటో కార్మిక సంఘాలతో సమ్మె బంద్ జయప్రదం జరిగింది**

**ప్రభుత్వ రంగ సంస్థలు సహజ వనరులు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల వరం చేస్తున్నదని యండి బషీర్**





**వరంగల్ న్యూస్:** వరంగల్ నగరంలోని 12,13 డివిజన్ దేశాయిపేట రోడ్ లో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త కార్మిక కర్షక బందును స్వచ్ఛందంగా జయప్రదం చేస్తున్న ఆటో కార్మికులు. వరంగల్ పోచమ్మ మైదాన్ ప్రాంతంలోని దేశాయిపేట రోడ్డులో సిపిఎం పార్టీ కాశీబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ అధ్వర్యంలో ఆటో కార్మికులు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా నిలిచి వారు ఆటోలు నడపకుండా కార్మిక సమ్మె బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షిట్ ప్రకటిస్తూ 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని వివిధ కార్మిక కర్షక సంఘాలతో పాటు నిర్ణయం తీసుకున్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారానకొచ్చి 10 సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగ కార్మికవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు భారత్ వెలిగిపోతుంది అత్యధిం ఆయేగా విశ్వరువు ఆత్మనిర్భర్ భారత్, మేకింగ్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చిన ఏమీ ఉరగలేదు బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు నేడు ఉద్యోగ కల్పన పడిపోయింది నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికులు నిజవేతనాలు 20% తగ్గిపోయాయి రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులు నిరుద్యోగులుగా మారి హోటల్లో ఆటో డ్రైవర్ గా కార్మికులుగా మిగిలిపోయారు మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతలాకుతలం బతుకులుగా మారాయని ఎద్దేవా చేశారు ఈ కార్యక్రమంలోఎండి నబీ, మంద ప్రభాకర్, జూపాక రాజు, రఫీక్, ఇంతియాజ్, గౌస్ పాషా, చందు, మహేష్, పాల్గొన్నారు.

# జూలూరుపాడులో భారత్ బంద్ విజయవంతం

**జూలూరుపాడు :** జూలూరుపాడు మండల కేంద్రంలో వ్యాపార, విద్యాసంస్థలు, పూర్తి బంద్. నిర్వహించారు.ప్రధాన రహదారిపై అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకోను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగుల్ మీరా అధ్యక్షతనఅఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి కేంద్రం ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను లికిత పూర్వకంగా రద్దు చేసినట్లు మోసం చేసి పార్లమెంట్లో అమలు చేయటాన్ని వ్యతిరేకిస్తూ అదేవిధంగా కార్మిక సంక్షేమ బోర్డు సాధించుకున్న చట్టాలను దాన్ని నాలుగు కోడలుగా కుదించి రావటం వల్ల నాలుగు చట్టాలను తీసుకురావడం వల్ల కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలుగా అమలు చేస్తున్న తీరును కార్మిక కర్షక వ్యతిరేకంగా ఈరోజు జూలూరుపాడు మండల కేంద్రంలో గ్రామీణ భారత్ బందును విజయవంతం చేయడం జరిగింది.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ నాలుగు చట్టాలను రద్దుచేసి వ్యవసాయ మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు





ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ ప్రజాపందా మండల కార్యదర్శి బానోద్ ధర్మ, ఎమ్మెల్యే డెమొక్రసీ మండల కార్యదర్శి వల్లోజు రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్, అఖిలపక్షం మండల నాయకులు, ఎల్లంకి మధు ఎస్కే చాంద్ పాషా గార్లపాటి వెంకటి వల్లమల్ల చందర్రావు భానోత్ మధు కరాటే నవీన్, కొలిపాక శ్రీను, గడదేశి కనక రత్నం, ఈశ్వర్, రాయల సిద్ధు, గూగుల్ నరసింహ, వీరు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు :**

వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాందాస్ నాయక్ అసెంబ్లీలో వైరా నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తూ,సీతారామ ప్రాజెక్ట్ ద్వారా వైరా నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లోకి నీటిని నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

-రిజర్వాయర్ సాగు నీటితో పాటుగా తాగునీటికి కూడా వినియోగిస్తున్నారు రిజర్వాయర్లు 18 అడుగులు మేర నీరు ఉండేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అంతేకాకుండా కుడి ఎడమ కాలువలకు అవసరమైన గైడ్వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రభుత్వం వైరా ప్రాంత రైతులను ఆదుకోవాలని విన్నవించారు-కొణిజర్ల ఏన్కూరు మండలాల నుండి సాగర్ మేజర్ కాలువ ప్రవహిస్తుంది కానీ ఈ మండలాలకు సాగునీరు అందులో లేదు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఈ రెండు మండలాలకు సాగునీటిని అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.-నియోజకవర్గంలో అత్యధికంగా గిరిజన గ్రామాలు ఉన్నాయి గిరిజన గ్రామాలకు ప్రధానంగా ఐటిడిఎ ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రైతుల పంట పొలాల్లో బోర్లు వేసిబోర్లు , విద్యుత్ సౌకర్యాన్ని కల్పించాలని -ఐటీడీ ద్వారా రుణాలు మంజూరు చేయాలని విన్నవించారు.-జూలూరుపాడు మండలంలో 18 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు సిబ్బందిని కూడా నియమించారు కానీ ఎటువంటి వైద్య సేవలు అందడం లేదు గిరిజన ప్రజలను దృష్టిలో ఉంచుకొని వైద్య సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.-సింగరేణి పుట్టినిల్లుగా ఉన్న కారేపల్లి మండలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టి, షాప్ నిధులు ద్వారా మండలాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు

-వైరా నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడితే అటు అన్ని గిరిజన గ్రామాలకు వైద్య సేవలు అందుతాయని అంతేకాకుండా -నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల తో పాటుగా, ఇంటర్నేషనల్ పాఠశాల, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మించాలని సభ దృష్టికి తీసుకొని వచ్చారు.. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సభలో మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని మంత్రులు సమాధానమిచ్చారు.

# స్వచ్ఛందంగా గ్రామాలలో గ్రామీణ భారత్ బంద్





**ములకలపల్లి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలంలో ముఖమామిడి కమలాపురం,జగన్నాథపురం పలు గ్రామాలలో పాఠశాలలు దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా స్వచ్ఛంద పాఠశాలలో మూసివేసి బంద్ లో పాల్గొనడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అఖిలభారత్ ప్రగతిశీల రైతు సంఘం పాల్వంచ డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు అశోక్ నాయకులు శరత్ ఇతిహాస్ దుర్గన్న కుంజ రామ్మూర్తి కల్తీ పాపయ్య సవల శివ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించాలి

**భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం**

**కార్మిక,రైతు,ప్రజా వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి**

**ములకలపల్లి ఫిబ్రవరి 16 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండల కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వ కార్పొరేట్,మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూప భాస్కర్,తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పేటేటి నరసింహ రావు,టిడిపి మండల అధ్యక్షులు తేళ్ళ చెన్నయ్య,సిపిఐ మండల కార్యదర్శి ఎం డి యూసుఫ్,డిమాండ్ చేశారు.దేశవ్యాపిత గ్రామీణ భారత్ బంద్ లో బాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఆల్ ట్రేడ్ యూనియన్,అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు,మండలంలోని అన్ని రకాల వ్యాపార సంస్థలు,పెట్రోల్ బంకులు,బ్యాంకు లు స్వచ్ఛందంగా మూసి వేయడం జరిగింది.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తుందని ఆరోపించారు.మోడీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు మాయ మాటలు చెప్పి అధికారులకు వచ్చి పది సంవత్సరాలు అవుతున్న నిరుద్యోగుల ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎన్నో ఏళ్లుగా బ్రిటిష్ ప్రభుత్వంపై కార్మిక వర్గం రక్తం చిందించి పోరాడి తెచ్చుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చి కాంట్రాక్టర్,ఔట్సోర్సింగ్ విధానాన్ని పెంచి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు వాటాల అమ్మకం ప్రైవేట్ పరం చేయడం ఆపాలని అన్నారు.కార్మికులందరికీ కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.అన్ని రకాల ఆహార వస్తువులపై జీఎస్టీ ఉపసర్వించుకోవాలని డిమాండ్ చేశారు.నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం లో రెండు వందల రోజులు పని కల్పించి రోజుకూలీ ఆరు వందల రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పేద మధ్యతరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణమాఫీ చేసి ఆరవై ఏళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కుంజ కృష్ణ,ఎంపీటీసీ నూపా సరోజిని,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బుగ్గారపు సత్యనారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాలోతు రావూజ,సిపిఐ మండల నాయకులు నరాటి రమేష్,తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జహీర్, అంగన్వాడి యూనియన్ మండల కార్యదర్శి శోభారాణి,పాలకుర్తి రవి,బుగ్గ వెంకట నరసమ్మ,సాయి రత్న,ఓరుగంటి శ్రీను,కీసరి జయ,సత్రబోయిన వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



## బోల్సా గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన




**తానూర్:ఫిబ్రవరి16** నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోల్సా గ్రామంలో శుక్రవారం,స్థానిక పోలీసులు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియంత్రణ అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఎస్ఐ లోకం సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ పోలీసులు చేస్తున్న కృషిని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి వద్ద వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు బి.శ్రీనివాస్, ఎఎస్ఐ భాను, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఐ, ఎస్సై, లను ప్రత్యేక పూజ కార్యక్రమాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులు పూజారులు



**జూలూరుపాడు ఫిబ్రవరి,15:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లోని పడమట నర్సాపురం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరను ఆదివాసి పెద్దలు, పూజారులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతరలో నిర్వహించే ప్రత్యేక పూజ కార్యక్రమాలకు సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై జీవన్ రాజులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ జాతరకు జూలూరుపాడు మండల ప్రజలే కాక చుట్టుపక్కల మండలాల ప్రజలకు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ మొక్కులను తీర్చుకుంటున్నారు.

## తానూర్ లో కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మికుల సమ్మె



**తానూర్:**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన తానూర్ లోని తహశీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం కార్మికులు సమ్మెను చేపట్టి తహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతోందన్నారు,కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు,వంట గ్యాస్ లపై కేంద్రం ఎక్సైజ్ సుంఖం తగ్గించాలని,ప్రజా పంపిణీ వ్యవస్థ పిడిఎస్ విస్తరించాలన్నారు,14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు,ఈ కార్యక్రమంలో మండల ఆశా వర్కర్ల అధ్యక్షులు సరిత,ఉపాధ్యక్షులు ముత్యవ్వ,కోశాధికారి లక్ష్మి, సహాయ కార్యదర్శి భబిత, సంఘం సభ్యులు తనుశ్రీ పోసాని,అనిత, మధ్యాహ్నం భోజనం మండల అధ్యక్షులు భారత్ భాయి, ఉపాధ్యక్షులు సుమన్ బాయి,సంఘం సభ్యులు సవిత.గజ్జవ్వ, సావిత్రిబాయి లాలు, గంగాధర్, విజయ,సుమన్ భాయి, తదితరులు, పాల్గోన్నారు..

## బోల్సా లో వైభవంగా బోనాల పండుగ

**తానూర్,ఫిబ్రవరి 16 ::** నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోని బోల్సా గ్రామంలో శుక్రవారం బోనాల పండుగను కన్నుల పండువగా నిర్వహించారు,ఈ సందర్భంగా మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంతో పాటు గ్రామంలోని ప్రధాన ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు,సాయంత్రం అమ్మవారికి శివశక్తుల పూనకాలు భాజా భజంత్రాలతో బోనాల పండుగ శోభయాత్ర వైభవపేతంగా నిర్వహించారు,అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమంలో మహిళలు మంగళహారతులతో బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొని గ్రామ దేవతలకు బోనాలను సమర్పించారు,ఈ సందర్భంగా గ్రామంలోని సకల సౌభాగ్యాలు చల్లంగా చూడాలని ఆ దేవునివేడుకున్నారు,ప్రతిఏటా ఆనవాయితీగా నిర్వహించే ఈ



బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు,భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలను చేపట్టారు,ఈ సందర్భంగా పుట్టింటి ఆడపడుచులు గ్రామానికి చేరుకొని బోనాల పండుగ శోభా ర్యాలీలో పాల్గొని అమ్మావారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు,ఆడపడుచుల రాకతో గ్రామంలో ఎటు చూసిన బోనాల,ఊరు పండుగ శోభా సంతరించుకుంది,ఈ కార్యక్రమంలో ఆలయ కమీటీ సభ్యులు,గ్రామపెద్దలు, మహిళలు,యువకులు,భక్తులు,తదితరులు,పాల్గోన్నారు..

## పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ కు సన్మానం



**తానూర్,ఫిబ్రవరి 16:**

తానూర్ మండల ఇంచార్జీ ఎంపీడీవోగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ మోహన్ సింగ్ ను శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కోలూర్ గ్రామ తాజా మాజి సర్పంచ్ కాంతాల చంద్రకళ శ్రీనివాస్ రెడ్డి తో పాటు కోలూర్ గ్రామానికి చెందిన పలువురు వివిధ పార్టీల నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్ పటేల్,అబ్దుల్ గని, జ్ఞానేశ్వర్,బి.మాధవరావు, సాయినాథ్, షేక్ అహ్మద్ , కార్యదర్శి సహేంధర్, తదితరులు,పాల్గోన్నారు..

## కార్మిక రైతాంగ వ్యతిరేక మోడీని గద్దె దించాలి

**కార్మిక కోడ్లను రద్దు చేయాలి - సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**
**ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ**
**సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ప్రదర్శన**




**సిద్దిపేట :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతూ కార్మిక రైతు ఉద్యోగుల కూలీల వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని మోడీని గద్దె దించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రజానీకానికి పిలుపునిచ్చారు సిఐటియు ఏఐటియుసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం మతతత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బందు లో భాగంగా గజ్వేల్ పట్టణంలో ర్యాలీ రాస్తారోకో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ లు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ కంపెనీల కోసం చట్టాల రూపొందించారని కార్మిక రక్షణ చర్యలు తొలగించడం జరిగిందని అన్నారు కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కనీస పెన్షన్ 10000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేశారు మున్సిపల్, గ్రామ పంచాయతీ, విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని అన్నారు ఆటో డ్రైవర్లు హమాలి భవన నిర్మాణం అసంఘటిత రంగ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సమగ్ర బీమా సౌకర్యం కల్పించాలని అన్నారు స్కీం వర్కర్లు అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం కనీస వేతనం బీమా పెన్షన్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గిన కేంద్ర ప్రభుత్వం మాత్రం చమురుపై పన్నులు విధిస్తూ ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసిందని విమర్శించారు నిత్యవసర సరుకులకు జీఎస్టీ తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి జిల్లా నాయకులు వేణుగోపాల్ రంగారెడ్డి బాల లక్ష్మీ నర్సింలు ఏఐటీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోశయ్య, కార్మిక సంఘాల నాయకులు యాదగిరి కుమార్ ఎల్లయ్య స్వామి కనకవ్వ బాబు మల్లేశం దశరథ్ నగేష్ బాబురావు వెంకటేష్ శ్రీనివాసు పోశయ్య సాజిద్ కుమార్ సురేందర్ దుర్గారెడ్డి ఆ రాములు కనుకయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలి

**నిత్యం తాగునీరు సరఫరా చేయాలి**
**ఈ వేసవిలో క్షేత్ర స్థాయిలో ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలి**
**వీడియో కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ:** వేసవిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటిని అన్ని గ్రామాలకు నిత్యం సరఫరా చేసేలా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటి పన్ను వసూలు తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఎంపీడీఓ లు, ఎంపీఓ లు, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ గ్రామంలో తాగునీటి సరఫరాలో ఎక్కడా ఇబ్బంది రాకుండా, అంతరాయం లేకుండా సాఫీగా నీటిని సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. నీటి టాంక్ లు, పైప్ లైన్ లలో లీకేజీ, కనెక్షన్లు ఇవ్వకపోవడం వంటి సమస్యలు ఏమైనా ఉంటే గుర్తించాలన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే స్థానికంగానే పరిష్కరించాలని సూచించారు. ఎక్కువ ప్రభావితం చూపే విధమైన సమస్యలు ఉంటే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ కలిసి దానిపై దృష్టి పెట్టాలని, సమస్యను పరిశీలించి పరిష్కరించాలని, మరమ్మత్తు, ఇతర పనులను వచ్చే బుధవారం లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి నుంచే సరైన ప్రణాళికతో ఉండాలన్నారు. ప్రతీ ఇంటికి నీరు సరఫరా అయ్యేలా చూడాలని, బోర్ ల ద్వారా నీటిని అందించవద్దని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బోర్ లపై ఆధారపడాలని అన్నారు.అలాగే నీటిని రోజూ క్లోరినేషన్ చేయించాలని, ప్రతి పది రోజులకు ఒకసారి నీటి ట్యాంక్ లు శుభ్రం చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లపై చెత్తాచెదారం ఉండకూడదని, మురికి కాలువల్లో సిల్ట్ తొలగింపజేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇండ్ల నుంచి చెత్త సేకరించాలని, తడి, పొడి చెత్తగా వేరు చేసి ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఇంటి పన్ను వసూలుపై ఆరా తీసిన కలెక్టర్ ఇప్పటివరకు తక్కువ వసూలు చేసిన గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేకంగా మాట్లాడారు.



**ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి**

ఉపాధి హామీ పనులు చేసే కూలీలకు సౌకర్యాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పని చేసే చోట తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్ లు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఉండాలని తెలిపారు. కూలీలకు 100 రోజులు పని కల్పించాలని, వేతనాలు వచ్చేలా చూడాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని, నీటిని పట్టాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జెడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈ ఈ లు విజయ్, జానకి,

## రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ ను కలిసిన సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్



**వేములవాడ :** కలెక్టర్ అనురాగ్ జయంతిని సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా నియామకమైన లావణ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఛాంబర్లో కలెక్టర్ అనురాగ్ జయంతి ని కమిషనర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. లావణ్య హైదరాబాద్ జీహెచ్ఎంసీ(అసిస్టెంట్ ఎస్టేట్ ఆఫీసర్) నుంచి సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా రాగా, ఇక్కడి కమిషనర్ ఆయాజ్ జమ్మికుంటకు వెళ్ళిన విషయం తెలిసిందే.

## రాజన్నను దర్శించుకున్న మండలి డిప్యూటీ చైర్మన్‌లిబండ ప్రకాష్

– ఆలయంలో స్వామివారికి పూజలు



**వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ సతీ సమేతంగా శుక్రవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు.. మండలి డిప్యూటీ చైర్మన్ దంపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం చేసి, శేష వస్త్రము కప్పారు. ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, లడ్డు ప్రసాదం అందజేశారు. ఇక్కడ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఉన్నారు.

## వేములవాడరాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ:** మేడారం సమ్మక్క సారాలమ్మ జాతర సమీపిస్తున్నందునా వనదేవతల ను దర్శించుకునే ముందు రాజన్న ను దర్శించుకునే ఆనవాయితీ నేపథ్యంలో శుక్రవారం 25వేలసంఖ్యలో భక్తులు దర్శించికొని మొక్కులు చెల్లించుకున్నారు .భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.



**మహాశివరాత్రి జాతరకు ముస్తాబు అవుతున్న రాజన్న ఆలయం**

వచ్చే నెల 8న జరుగనున్న మహాశివరాత్రి జాతరకు రాజన్న ఆలయాన్ని అందంగా ముస్తాబు చేయడానికి ఫైర్ ఇంజన్లతో రాజన్న ఆలయ రాజగోపురం తో పాటు, దేవాలయం విమాన గోపురాలను శుభ్రం చేసినారు. శుక్రవారం నుండిఆలయ గోపురాలకు రంగులు వేస్తున్నారు.

## రైతులకు వ్యతిరేకంగా సాగుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలే కూల్చేస్తారని కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు



**పటాన్ చేరు :** కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెళ భాగంగా చిట్కుల్ గ్రామంలో ఆయన మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాల అవలంబిస్తూ వారి పొట్ట కొడుతుందని ఆరోపించారు. కనీస ధర లభించకపోవడంతో రైతులు జాతీయ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో ఆందోళన దిశగా దిగారన్నారు. పంట పండించే రైతులకు కనీస మద్దతు లేకపోవడంతో రైతులు నానా అగచాట్లు పడుతున్నారని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా మార్చి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆరోపించారు. రెండు లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ శక్తులకు మాఫీ చేసి కార్మిక కర్షకుల పొట్టకొడుతున్నారన్నారు. మతతత్వ పార్టీగా ప్రజల్లో మతవాదాన్ని రేకెత్తిస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తుందని ఆరోపించారు ఇలాంటి మతతత్వ పార్టీని ప్రజలు నమ్మవోరని పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా శివపార్వతుల ఊరేగింపు మహోత్సవం



**సంగారెడ్డి :** శివపార్వతుల రథోత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని శుక్రవారం సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పోతిరెడ్డిపల్లి లోని శివాలయం నుండి సోమేశ్వర వాడలోని శివాలయం వరకు ఊరేగింపుతో పురవీధుల గుండా బయలుదేరారు. శివ స్వాములు భజనలు చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమగ్ర కుల గణనకు
# ప్రభుత్వం కట్టుబడి ఉంది



**- కుల గణనకు శాసనసభ ఆమోదం తెలపడం హర్షణీయం**
**- మద్దతు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు**
**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట ఫిబ్రవరి16**

సమగ్ర కుల గణన కు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం పట్ల బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ కుల గణన తీర్మానానికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సహచర మంత్రులు, వివిధ పార్టీల ఫ్లోర్ లీడర్ లకి, ఎమ్మెల్యేలకి ధన్యవాదాలు తెలిపారు. డోర్ టూ డోర్ కుల గణన కి యావత్ కాంగ్రెస్ పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తమ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల్లో హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం డోర్ టూ డోర్ సమగ్ర కుల గణన చేపట్టిందన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, ఏఐసిసి తెలంగాణ ఇంఛార్జి దీపాదాస్ మున్షీ లకి ధన్యవాదాలు చెప్పారు. దేశ వ్యాప్తంగా వెనుకబడిన తరగతుల కుల గణన చేయాలని కాంగ్రెస్ పార్టీ తీర్మానించిందని, అందులో భాగంగానే తెలంగాణ ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన విధంగా డోర్ టూ డోర్ సమగ్ర కుల గణన కి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# సురభి సేవలు సూపర్

**- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ - అక్కేనపల్లి మోడల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం**




**సిద్దిపేట ఫిబ్రవరి16**

విద్యార్థుల ఆరోగ్యం కోసం సురభి మల్టీ స్పెషాలిటీ, మిట్టపల్లి సురభి మెడికల్ కళాశాల వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అక్కేనపల్లి మోడల్ స్కూల్ రవీందర్ అన్నారు. ఈ మేరకు శనివారం నంగునూరు మండలంలోని అక్కేనపల్లి మోడల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి పీఆర్వో పర్శరాములు తో కలిసి వారు మాట్లాడుతూ సురభి ఆస్పత్రి వారు అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరం లో 363 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సురభి హాస్పిటల్ మార్కెటింగ్ ఇంచార్జి చరణ్, రాజు, ఆస్పత్రి వైద్యులు, స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే దుబ్బాక అభివృద్ధి

**- కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు మదాసు రాములు గౌడ్**



**దుబ్బాక, ఫిబ్రవరి 16**

దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడి మదాసు రాములు గౌడ్ అన్నారు. టీపీసీసీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా రాయపోల్ మండల పరిధిలోని తిమ్మకపల్లి గ్రామానికి చెందిన మాదసు రాములు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం గాంధీభవన్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అద్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవీ అప్పజెప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయమన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎంపిక కు సహకరించిన డిసిసి అధ్యక్షులు తూంకుంటా నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు హనుమండ్లకాడి కిష్టారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## యోగా తో
# ఆరోగ్య జీవనం



**- సూర్య నమస్కారాలు అలవర్చుకోవాలి**
**- పతాంజలి యోగ, యువ భారత్ జిల్లా అధ్యక్షుడు పెద్ది మనోహర్**
**- రథ సప్తమి ని పురస్కరించుకుని సామూహిక సూర్య నమస్కారాలు**



**సిద్దిపేట ఫిబ్రవరి16**

యోగాభ్యాసంతో ఆరోగ్య వంతమైన జీవనం కొనసాగించ వచ్చని పతంజలి యోగ, యువభారత్ జిల్లా అధ్యక్షుడు పెద్ది మనోహర్, రన్నర్స్ అసోషియోషన్ ప్రతినిధి కత్తుల బాపురెడ్డి లు అన్నారు. రథ సప్తమి పురస్కరించుకొని శుక్రవారం పతంజలి యోగ, యువ భారత్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో సరస్వతి శిశుమందిర్ లో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించారు. యోగ గురువుల ఆధ్వర్యంలో సూర్య నమస్కార శ్లోకాలను పఠిస్తూ 12 సార్లు సూర్యనమస్కారాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవకోటికి సూర్యభగవానుడు ప్రత్యక్ష దైవమని, మానవ మనగడుకు ఆహారంతో పాటుగా సూర్యరశ్మి కీలకమన్నారు. ప్రతి ఒక్కరు యోగ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. యోగతో శారీరక, మానసిక ఆరోగ్యం చేకురుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ అశోక్, డా. కృష్ణ మూర్తి, సుజాత, రాజమణి, జయలక్ష్మి, విజయలక్ష్మి, పరంధములు, ఆహార యోగ ప్రతినిధి సామ ఎల్లారెడ్డి, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి పూదిల్ల శ్రీనివాస్, పతంజలి యోగ ప్రతినిధులు, నగేశ్, శ్రీనివాస చారి, తిప్పర్తి భాస్కర్, జూలురి రవికుమార్, కాపర్తి రాములు, కనకరాజు, గోపిశెట్టి బిక్షపతి, అయిత కాశీనాథ్, మమత, దేవేందర్ గౌడ్, బల్ల భాస్కర్, నవీన్, ప్రభుదాస్, రాంచంద్రారెడ్డి, రవీందర్ రెడ్డి, రాంరెడ్డి, మహేశ్, రాజు, శ్రీనివాస్, హన్మంతరెడ్డి, మల్లేషం, రాజు, తోట రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై
# అవగాహన కల్గియుండాలి



**- ఏకాగ్రతతో చదివి విద్యావంతులు కావాలి**
**- రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి**
**- రాఘవపూర్ కేజీబీవీ లో మహిళల రక్షణ, మూఢ నమ్మకాలపై అవగాహన**
**- ఆకట్టుకున్న నరేశ్ మ్యాజిక్**
**- సీఈఐఆర్ టెక్నాలజీతో దుబ్బాక వాసికి ఫోన్ అప్పగింత**

**సిద్దిపేట ఫిబ్రవరి16**



మహిళల రక్షణకు అనేక చట్టాలు న్నాయని, ప్రతి విద్యార్థిని మహిళా చట్టాలపై అవగాహన కల్గియుండాలని సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి సూచించారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాఘవాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళల రక్షణ, మూఢనమ్మకాలు, తదితర అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలు నిర్భయంగా ఏ సమస్య ఉన్నా తల్లిదండ్రులతో చెప్పుకోవాలని తెలిపారు. ఏకాగ్రతతో చదువుకొని మంచి విద్యావంతులు కావాలని సూచించారు. చదువు ఒక్కటే మనిషి మనుగడను మారుస్తుందని, ప్రతి ఒక్కరూ బాగా ఇష్టపడి చదువుకొని జీవితంలో పైకి ఎదగాలన్నారు. ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో మూఢనమ్మకాలు బాణమతి వంటి అపనమ్మకాలతో కొట్టుకోవడం ఒకరికొకరు కక్షలు పెంచుకోవడం మంచిది కాదని సూచించారు. అంతకుముందు మూఢ నమ్మకాలపై నరేశ్ చేసిన మ్యాజిక్ అందర్నీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కవిత ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా విద్యాలయం ప్రిన్సిపల్ కవిత, అధ్యాపకులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

**సెల్ ఫోన్ అప్పగింత...**

సీఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న ఫోన్ ని దొరకబట్ట వచ్చని రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. దుబ్బాక ప్రాంతానికి చెందిన శివ కుమార్ గత ఏడాది నవంబర్ లో ఇర్కోడ్ లో ఫోన్ పోగొట్టుకున్నాడు. సీఈఐఆర్ టెక్నాలజీని ఉపయోగించి అట్టి మొబైల్ ను స్వధీనం చేసుకొని శుక్రవారం రోజున అందించినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు శివ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# భాగ్యనగరంలో బాలకృష్ణ హంగామా



ఓ వైపు సినిమాలు, మరోవైపు రాజకీయాలు, ఇంకోవైపు కేన్సర్ హాస్పిటల్.. క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు బాలకృష్ణ. మూడు బాధ్యతల్నీ సమర్థవంతంగా నెరవేరుస్తున్నారనడానికి ఆయా రంగాల్లో ఆయన విజయాలే నిదర్శనం. ఏపీలో ఎన్నికల వేడి మొదలైంది. వచ్చే నెల నుంచి బాలకృష్ణ తన నియోజకవర్గం హిందూపురంలో బిజీబిజీ. అందుకే.. బాబీ దర్శకత్వంలో చేస్తున్న 'ఎన్‌బీకే 109' షూటింగ్‌ను చకచకా పూర్తిచేసేపనిలో ఉన్నారు బాలయ్య.ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 30శాతం పూర్తిచేసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో వేసిన భారీ సెట్‌లో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. బాలయ్యపై కీలక సన్నివేశాలతోపాటు ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్‌ని కూడా ఈ సెట్‌లోనే తెరకెక్కిస్తున్నారు దర్శకుడు కె.ఎస్.రవీంద్ర(బాబీ).వచ్చే నెల నుంచి బాలకృష్ణ అందుబాటులో ఉండరు గనుక, ఆ నెలలో ఆయన లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారని సమాచారం. దానికోసం మరో షెడ్యూల్ కూడా ప్లాన్ చేశారు బాబీ. ఎట్టిపరిస్థితుల్లో రానున్న దసరాకి ఈ సినిమాను విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దుల్కర్ సల్మాన్ కీలక పాత్రలో నటించనున్న ఈ చిత్రంలో బాబీడియోల్ విలన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. త్రిష, మీనాక్షి చౌదరి, శద్ధాశ్రీనాథ్ కథానాయికలుగా నటిస్తున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే ఊర్వశీ రౌతాలా కూడా ఇందులో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నట్టు తెలిసింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే.




# వాస్తవాల్ని చూపించే ప్రయత్నం చేశాం ఏపీ ముఖ్యమంత్రి

## వై.యస్.జగన్మోహన్ రెడ్డి



ఏపీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జీవితంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ 'వ్యూహం', 'శపథం' చిత్రాలను నిర్మించిన విషయం తెలిసిందే. రామదూత క్రియేషన్స్ పతాకంపై దాసరి కిరణ్‌కుమార్ నిర్మించారు. ఈ సినిమాల్లో అజ్మల్, మానస ముఖ్య పాత్రల్ని పోషించారు. 'వ్యూహం' ఈ నెల 23న, 'శపథం' మార్చి 1న ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మంగళవారం ట్రైలర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా రామ్‌గోపాల్‌వర్మ మాట్లాడుతూ 'సెన్సార్ అనేది ఔట్ డేటెడ్ వ్యవస్థ. ఏ కథ తీసినా వాళ్లకు అభ్యంతరాలుంటాయి. ఈ సినిమాలో కొన్ని సీన్స్ తీసివేశారు. అయినా కథలోని ఎమోషనల్ కంటెంట్ మిస్ కాలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఫిలిం మేకర్‌కు వాస్తవ ఘటనలను తన కోణంలో చూపించే అధికారం ఉందని హైకోర్టు మాకు ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొంది. వై.యస్.రాజశేఖర్ రెడ్డి మృతి నుంచి వై.యస్.జగన్ ప్రమాణ స్వీకారం వరకు 'వ్యూహం' కథ ఉంటుంది. జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం నుంచి చంద్రబాబు జైలుకు వెళ్లేవరకు 'శపథం' కథలో చూపిస్తున్నాం' అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 500 థియేటర్లలో ఈ చిత్రాలను విడుదల చేయబోతున్నామని నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ తెలిపారు..

# కరణ్ జోహార్-సారా సినిమా నేరుగా ఓటీటీలోకి



సారా అలీఖాన్ కీలక పాత్రలో కరణ్ జోహార్ నిర్మించిన తాజా చిత్రం 'ఏ వతన్ మేరే వతన్'. ఇమ్రాన్ హష్మి, సచిన్ ఖేడ్కర్, అభయ్ వర్మ, స్పార్ష్ శ్రీవాత్సవ, అలెక్స్ ఓ నేలి, ఆనంద్ తివారీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. కణ్ణన్ అయ్యర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నేరుగా ఓటీటీ వేదికగా విడుదల కానుంది. ఈ చిత్రాన్ని మార్చి 21 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నట్లు తెలుపుతూ అమెజాన్ ప్రైమ్ గ్లింప్స్‌ను ఇంటర్నెట్‌లో విడుదల చేసింది.భారతదేశ చరిత్రలో ఇప్పటిదాకా ప్రసారం కాని సరికొత్త అధ్యాయాన్ని ఈ సినిమా ద్వారా ఆవిష్కరించనున్నట్లు అమెజాన్ ప్రైమ్ ఈ వీడియో ద్వారా తెలియజేసింది. స్వాతంత్ర్యోద్యమ కాలంలో అండర్ గ్రౌండ్ రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యమకారుల్లో ఉత్సాహాన్ని నింపిన ఓ మహిళ కథతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఉషా మెహతా జీవిత కథ నుంచి స్ఫూర్తి పొంది సంస్థ పేర్కొంది.

## ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌కి అదే నిదర్శనం



'కొత్త కంటెంట్‌తో, కొత్త జానర్‌లో సినిమా చేస్తే తప్పకుండా విజయం సాధిస్తుందని నా నమ్మకం. అందుకే సినిమా నిర్మించాలి అనుకున్నప్పుడు భిన్నమైన కథ కోసం చూశాను. వి.ఐ.ఆనంద్ చెప్పిన కథ కొత్తగా అనిపించింది. విజయంపై సంపూర్ణ నమ్మకంతో ఈ సినిమా చేశాం. విడుదలకు ముందే నిర్మాతగా అన్ని విధాలుగా సంతోషంగా ఉన్నాను.' అన్నారు నిర్మాత రాజేశ్ దండా.హాస్య మూవీస్ పతాకంపై ఆయన నిర్మించిన చిత్రం 'ఊరుపేరు భైరవకోన'. సందీప్‌కిషన్, కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ ప్రధానపాత్రధారులు. వి.ఐ.ఆనంద్ దర్శకుడు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అనిల్ సుంకర ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈ నెల 16న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత విలేకరులతో ముచ్చటించారు. 'ప్రీమియర్ షోస్ అన్నీ ఫుల్ అయ్యాయి.ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌కి అదే నిదర్శనం. భైరవకోన అనే ఊర్లో జరిగే ఊహించని సంఘటనల నేపథ్యంలో ఈ సినిమా కథ సాగుతుంది. గరుడ పురాణంలో మిస్ అయిన పేజీలకి, ఈ కథకి వున్న లింక్ చాలా ఆసక్తికరంగా ఉంది. 47 నిమిషాల అద్భుతమైన సీజీ వర్క్ ఈ సినిమాకు ప్రధాన బలం. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది' అని రాజేశ్ దండా చెప్పారు.అనిల్ సుంకర విలువైన సూచనలు ఈ సినిమాకు చాలా హెల్ప్ అయ్యాయని, సందీప్ కిషన్ చాలా కష్టపడ్డాడని, సినిమాకు చాలా హెల్ప్ అయ్యాడని, మా సంస్థకి నంబర్‌వన్ సినిమా అవుతుందని నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు. సాంకేతికంగా అద్భుతంగా ఉండే ఈ సినిమాలో శేఖర్‌చంద్ర సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని నిర్మాత తెలిపారు. అల్లరి నరేశ్‌తో 'బచ్చల మల్లి' చెప్పారు.

# ప్రేమికుల రోజున సాయిపల్లవితో కలిసి చై సర్‌ప్రైజ్!



ప్రేమికుల దినోత్సవం సందర్భంగా నాగచైతన్య, సాయిపల్లవి కలిసి ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ చేశారు. హిందీ చిత్రం కోసం జపాన్ వెళ్లిన సాయిపల్లవి, తండేల్ సినిమా షూటింగ్‌కు బ్రేక్ దొరకడంతో హైదరాబాద్‌లో రెస్ట్ తీసుకుంటున్న నాగచైతన్య కలిసి ఒక రీల్ చేశారు. ఈ స్పెషల్ మీడియాను ట్విట్టర్ (ఎక్స్) ద్వారా షేర్ చేశారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో తండేల్ సినిమా తెరకెక్కుతుంది. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. దేవీశ్రీప్రసాద్ మ్యూజిక్ అందిస్తున్నాడు. శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇటీవల ఒక గ్లింప్స్ విడుదల చేశారు. అందులో ఒక డైలాగ్ తెగ వైరల్ అయ్యింది. ఆ డైలాగ్‌తో చాలామంది ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ కూడా చేశారు. ఈ గ్లింప్స్‌కు వస్తున్న రెస్పాన్స్ చూసి నాగచైతన్య, సాయిపల్లవి కూడా ఇప్పుడు ఒక వీడియో చేశారు. వాలంటైన్స్ డే సందర్భంగా నాగచైతన్య ఈ రీల్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేశారు.తండేల్ గ్లింప్స్‌కు వస్తున్న రెస్పాన్స్ అద్భుతం. ఈ గ్లింప్స్ చూసి చాలామంది సొంతంగా రీల్స్ కూడా చేస్తున్నారు. అందుకే నేను, సాయిపల్లవి కలిసి ఈ రీల్ చేసి మీకు అందించాలని అనుకున్నాం. ప్రతి రోజు ప్రేమను సెలబ్రేట్ చేసుకోండి అని ట్విట్టర్ (ఎక్స్)లో నాగచైతన్య రాసుకొచ్చాడు.

# భర్తకు షాకిచ్చిన జోర్దార్ సుజాత.. దెబ్బకు రాకింగ్ రాకేశ్ మొహం మాడిపోయిందిగా..!



జోర్దార్ సుజాత గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. న్యూస్ యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన ఈమె.. బిగ్‌బాస్ షోతో జనాలకు చేరువయ్యింది. ఆ తర్వాత జబర్దస్త్ కామెడీ షోలోకి ఎంట్రీ ఇవ్వడంతో తెగ పాపులర్ అయిపోయింది. ఈ క్రమంలోనే రాకింగ్ రాకేశ్‌తో ప్రేమలో పడిన సుజాత.. అతన్నే పెళ్లాడి లైఫ్‌ను ఎంజాయ్ చేస్తోంది. ఈ క్రమంలోనే తన భర్తకు సర్‌ప్రైజ్ ఇస్తున్నానని చెబుతూనే పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. దీనికి సంబంధించిన వీడియోను జోర్దార్ సుజాత యూట్యూబ్‌లో షేర్ చేసింది.ఫిబ్రవరి నెల అంటే అందరికీ వాలంటైన్స్ డే మాత్రమే స్పెషల్ కానీ.. తనకు మాత్రం రెండు స్పెషల్స్ ఉన్నాయని ఆ వీడియోలో జోర్దార్ సుజాత చెప్పింది. వాలంటైన్స్ డేతో పాటు తన మ్యారేజ్ డే కూడా ఫిబ్రవరిలోనే ఉన్నాయని తెలిపింది. తనకు ఈ నెలతో మంచి అనుబంధంతో పాటు ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయని చెప్పింది. అందుకే ఇంత స్పెషల్ డేస్‌లో తన హజ్బెండ్‌కు గిఫ్ట్ ఇవ్వబోతున్నానని తెలిపింది. తన కోసం ఒక ఇల్లు కొన్నానని.. ఈ విషయం ఆయనకు కూడా తెలియదని ఆ వీడియోలో పేర్కొంది. ఈ 3%దీఎఖ% ప్లాట్ పూర్తి కావడానికి ఇంకో ఆరు నెలలు పడుతోందని.. కానీ ఈ మంత్‌లోనే రివీల్ చేయాలనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని బయటపెడుతున్నానని చెప్పింది. ఈ ఇల్లు నేనే కొన్నా.. మీ పేరు మీదే రిజిస్ట్రేషన్ చేయించా అని చెబుతూ.. రాకింగ్ రాకేశ్‌కు జోర్దార్ సుజాత సర్‌ప్రైజ్ ఇచ్చింది.జోర్దార్ సుజాత చెప్పిన మాటలకు ఒక్కసారిగా రాకింగ్ రాకేశ్ షాకయ్యాడు. ఆ తర్వాత తేరుకుని ఒక అమ్మాయిగా ఎంతో సాధించి ఇంతగా ఎదిగావు.. దయచేసి ఇలా నాకు ఇచ్చినట్టుగా మా అమ్మకు షాకివ్వకు అంటూ జోర్దార్ సుజాతను తెగ పొగిడేశాడు. అప్పుడు రాకింగ్ రాకేశ్‌ను సుజాత కాసేపు ఆటపట్టించింది.

ఆ తర్వాత ఆ ఇంటిని తాను కొనలేదని.. పక్కింటి వాళ్లు కొన్నారని అసలు ట్విస్ట్ ఇచ్చింది. ఇదంతా ప్రాంక్ అని తెలిపింది. జోర్దార్ సుజాత దెబ్బకు రాకేశ్ నోట మాట రాలేదు. కొద్దిసేపు గ్యాప్ తీసుకుని ఇలాంటి ప్రాంకులు చేయ వద్దని వారించాడు. సతీ సావిత్రి రేంజ్‌లో నటించావు.. నీకు మంచి ఫ్యూచర్ ఉందంటూ డైలాగులు చెప్పుకొచ్చాడు. రాకేశ్ ఫీలవ్వడం చూసిన సుజాత కాస్త బుజ్జగించింది. 'ఫీలవ్వకండి ఫ్యూచర్‌లో ఇలాంటి సర్‌ప్రైజ్ ఇవ్వాలంటే మీ ఫీలింగ్ ఎలా ఉంటుందో చూడ్డానికే ఇలా చేశా అని.. ఇది జస్ట్ ట్రైలర్ మాత్రమే' అని జోర్దార్ సుజాత నచ్చజెప్పింది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com